క్లుప్తంగా

కార్మికవర్గ ఐక్యత విచ్ఛిన్నం

చర్ల: కేంద్రంలో పాలన సాగిస్తున్న బీజేపీతోపాటు ఆర్ఎస్ఎస్, వీహెచ్‌పీ వంటి మతోన్మాద సంస్థలు కార్మికవర్గ ఐక్యతను విచ్ఛిన్నం చేస్తున్నాయని, దీనిని కార్మిక సంఘాలన్నీ ఐక్యమై ఎదుర్కోవాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కొలగాని బ్రహ్మచారి అన్నారు. బుధవారం మండంలోని కుదునూరులో జరిగిన సీఐటీయూ సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికవర్గం ఐక్యం కాకుండా ఉండాలన్న కుట్రతో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మతాన్ని వాడుకుంటోందని ఆయన ఆరోపించారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ పాయం రాధాకుమారి, నాయకులు శ్యామల వెంకటేశ్వర్లు, రవి, ఎం.విజయశీల, స్వరూప, లక్ష్మి, అనుసూయ, సావిత్రి, కృష్ణవేణి, చిలుకమ్మ తదితరులు పాల్గొన్నారు.

బిల్లులు రైతుల పేరిట ఇవ్వాలి

చండ్రుగొండ: విత్తన విక్రయ డీలర్లు రైతుల పేరుమీదనే బిల్లులు ఇవ్వాలని వ్యవసాయ శాఖ ఏడీఏ అఫ్జల్‌బేగం సూచించారు. మండలంలోని గుర్రాయిగూడెం గ్రామంలో బుధవారం సుజాతనగర్‌కు చెందిన ఓ వ్యక్తి నకిలీ మిర్చి విత్తనాలు విక్రయిస్తున్నాడనే సమాచారంతో ఎస్సై విజయలక్ష్మి ఆధ్వర్యంలో స్థానిక పోలీసులు ఆ వ్యక్తిని పట్టుకున్నారు. ఈ క్రమంలో ఏడీఏ అఫ్జల్‌బేగం పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నారు. అతడి వద్ద ఉన్న మిర్చి విత్తన పాకెట్లతోపాటు బిల్లులు పరిశీలించారు. బిల్లు రైతు పేరున కాకుండా ఇతర వ్యక్తి పేరున ఉండటం గమనార్హం. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ.. విత్తనాల తీసుకునే రైతు పేరునే బిల్లులు ఇవ్వాలని డీలర్లకు సూచించారు.

అన్నదానం

భద్రాచలంఅర్బన్: భద్రాద్రి హరిహర క్షేత్ర ప్రాంగణంలో ఉన్న శ్రీదేవి భూదేవి సహిత ప్రసన్న వేంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు సందర్భంగా బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిత్య బుధవార అన్న ప్రసాదాన్ని భానెల్లిపాక బంజరు చెందిన అక్కిన గౌతమ్–లక్ష్మీఫణి వర్షిణితో పాటు భద్రాచలానికి చెందిన బాచినెని మణి శంకర్–అమూల్య దంపతుల ఆర్థిక సహకారంతో సుమారు 250 మందికి ఆలయ ప్రాంగణంలో అందించారు.

అన్నప్రసాద నిలయం ప్రారంభం..

భద్రాద్రి దివ్య క్షేత్రంలో శ్రీనృసింహ సేవా వాహిని ఆధ్వర్యంలో గురువారం నుంచి నిత్యాన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు సంస్థ వ్యవస్థాపకుడు డాక్టర్ కృష్ణ చైతన్య సలహాదారులు శ్రీధర్, సభ్యులు ఓ ప్రకటనలో తెలిపారు.

బాధితులకు వితరణ

చర్ల: దుమ్ముగూడెంలో జరిగిన అగ్నిప్రమాదంలో ఇళ్లు దగ్ధమయ్యి తీవ్రంగా నష్టపోయిన బాధితుడు రామిశెట్టి గురువులు కుటుంబానికి ఎలమంచి సీతారామయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం 25 కిలోల బియ్యం, రూ.2,500 నగదు, నిత్యావసర సరుకులు, వంటసామాగ్రి అందజేశారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు, సీపీఎం నియోజకవర్గ కోకన్వీనర్ కారం పుల్లయ్య, సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు యలమంచి వంశీకృష్ణ, ఎంపీటీసీ సభ్యురాలు కొర్సా చిలకమ్మ, యలమంచి శ్రీనుబాబు, బర్రి నర్సింహారావు, సుక్కా గణేష్‌రెడ్డి, బైరెడ్డి సతీష్, త్రినాథరావు, వేణు, కర్రి బుజ్జి, ముసలి రాంబాబు, సాయిబాబు, నూకారెడ్డి, కనక రాజు తదితరులు పాల్గొన్నారు.

విప్ రేగాకు వినతి

మణుగూరురూరల్: మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని సింగరేణి పునరావాస గ్రామమైన కొత్త కొండాపురంలో నెలకొన్న సమస్యలపై గ్రామస్తులు ఇష్టూ ఆధ్వర్యంలో పినపాక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రేగా కాంతారావుకు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జీఎల్‌బీకేఎస్ రాష్ట్ర కార్యదర్శి నాసర్ పాషా, గ్రామస్తులు మాట్లాడుతూ.. గ్రామంలో సరైన రోడ్లు, తాగునీటి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేను కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే.. తగు చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామస్తులు కాటిబోయిన నరసింహారావు, కె.రవీంధర్, కె.కృష్ణ, ఎస్.వెంకటరమణ, కె.నాగస్వరూప, తాటి ఝాన్సీరాణి, కె.భారతి, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై నిర్లక్ష్యం

చర్ల: ఏజెన్సీలో గిరిజన చట్టాలను కాపాడడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, ఇది సరైన పద్ధతి కాదని ఆదివాసీ సేనా జిల్లా కో కన్వీనర్ కారం రమేష్ ప్రశ్నించారు. దుమ్ముగూడెం మండలంలోని రామారావుపేటలో బుధవారం ఆదివాసీ సేనా ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏజెన్సీలో కేవలం ఇసుక రీచ్‌ల కోసం మద్యం దుకాణాల ఏర్పాటు కోసమే పెసా గ్రామసభలు నిర్వహిస్తున్నారని, అవి కూడా తూతూ మంత్రంగానే నిర్వహిస్తూమమ అనిపిస్తున్నారని ఆరోపించారు. ఆదివాసీల అభివృద్ధి, సంక్షేమం కోసం రాజ్యాంగంలో రూపొందించబడిన చట్టాలను ఏమాత్రం అమలు చేసే విధంగా వ్యవహరించడం లేదని, అధికారులకు విన్నవించినప్పటికీ ప్రయోజనం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో నాయకులు జోగారావు, వెంకట్, మొగిలి, రవి, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రుల్లో మొక్కుబడిగానే తనిఖీలు

- నిబంధనలు పాటించని సెంటర్లపై చర్యలు శూన్యం
- ఆర్‌ఎంపీల క్లినిక్‌లను ముట్టని అధికారులు
- గప్‌చుప్‌గా కొనసాగిన రెండోవిడత తనిఖీలు


ఓ ప్రైవేట్ ఆస్పత్రిలోని రికార్డులు పరిశీలిస్తున్న అధికారులు (ఫైల్)

భద్రాచలంఅర్బన్: ఏజెన్సీ ప్రాంతం అయిన భద్రాచలంలో ఇటీవల జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారులు పలు ప్రైవేటు ఆస్పత్రులు, ల్యాబ్‌లు, డయాగ్నిస్టిక్ సెంటర్లు, స్కానింగ్ సెంటర్లు కలిపి మొత్తం 45 సంస్థలపై తనిఖీలు నిర్వహించారు. 10 ఆసుపత్రులు, ల్యాబ్‌లు సీజ్ చేసి 26 నోటీసులు ఇచ్చారు. అయితే ఈ తంతు మొక్కుబడిగా సాగిందని పలువురు విమర్శిస్తున్నారు. కొందరిని టార్గెట్‌గా చేసుకునే ఈ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు పట్టణంలో గుసగుసలు వినిపిస్తున్నాయి.

ఈ ఆస్పత్రులపై చర్యలేవి?

భద్రాచలం పట్టణంలో దాదాపు 50కి పైగా మల్టీ స్పెషాలిటీ, మెటర్నిటీ, ఆర్థోపెడిక్, దంత విభాగం, అయుష్, ఫిజియోథెరపీ తదితర ఆస్పత్రులున్నాయి. నాలుగు రాష్ట్రాల ప్రజలకు భద్రాచలం కేంద్ర బిందువుగా ఉండటంతో ఈ ఆస్పత్రులకు ప్రజల తాకిడీ ఎక్కువగానే ఉంది. ఈ క్రమంలో గడిచిన కొన్నేళ్లుగా భద్రాచలంలో ప్రైవేటు ఆస్పత్రులు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. వీటిలో చాలా వాటికి అనుమతులు లేకుండానే నిర్వహిస్తున్నారని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఇటీవల తనిఖీలు చేపట్టిన అధికారులు.. లైసెన్సులు లేని ఆస్పత్రులకు లైసెన్సులు తీసుకోవాలని సూచించి వదిలేస్తున్నారు. పలు దవాఖానాలను గాలి, వెలుతురు సరిగ్గా లేని ఇరుకు భవనాల్లో నిర్వహిస్తున్నారు. కొన్ని ఆస్పత్రులు అగ్నిమాపక శాఖ నిబంధనలు కూడా పాటించడం లేదు. ల్యాబ్, మందుల దుకాణాల్లో పని చేసే వారికి సైతం తగిన అర్హతలు ఉండడం లేదు. అయినప్పటికీ అధికారులు చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి.

ఆర్‌ఎంపీల వ్యవహారం తెలిసి కూడా..

పట్టణంలోని ఆర్‌ఎంపీ వైద్యులపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల చర్యలు శూన్యం. కొందరు ఆర్‌ఎంపీ వైద్యులు వారికి తెలిసిన ల్యాబ్‌ల నిర్వాహకుల సహకారంతో ఇంటి వద్దనే వైద్యం చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన వాస్తవాలు అధికారులకు తెలిసినా వారిపై చర్యలు తీసుకోకపోవడంలో అంతర్యమేమిటో అంతుచిక్కడం లేదు. అర్హతకు మించిన వైద్యం చేస్తున్న ఆర్‌ఎంపీలు, అర్హత లేని ల్యాబ్ నిర్వాహకులతో రోగులకు తప్పుడు నివేదికలు ఇచ్చిన ఘటనలు పునరావృతం అవుతూనే ఉన్నా అధికారులు మాత్రం వీరిపై చర్యలు తీసుకోవడం లేదు. రానున్నది వర్షా కాలం. ఇది సీజనల్ వ్యాధులు ప్రబలే కాలం. రోగుల సంఖ్య పెరిగి అవకాశం లేకపోలేదు. ఈ నేపథ్యంలో అటు ఆస్పత్రులు, ఇటు ల్యాబ్‌లు, ఆర్‌ఎంపీలను నిబంధనలకు అనుగుణంగా బలోపేతం చేసే బాధ్యత అధికారులపై ఉంది.

ఎవరినీ ఉపేక్షించం..



భద్రాచలం పట్టణం వ్యాప్తంగా ఉన్న 45 ప్రైవేటు ఆస్పత్రులు, ల్యాబుల్లో, స్కానింగ్ సెంటర్లు, డయాగ్నొస్టిక్ సెంటర్లలో తనిఖీలు నిర్వహించాం. ఇప్పటి వరకు 10 ఆస్పత్రులు, ల్యాబ్‌లు సీజ్ చేశాం. తనిఖీలు చేసిన బృందాలలో కొంత మంది మొదటి సారీ చేసిన క్రమంలో కొన్ని చోట్ల చిన్న చిన్న తప్పిదాలు జరిగిన మాట వస్తావమే. ఆస్పత్రులన్నీ నిబంధనలు పాటించాల్సిందే. ఈ విషయంలో ఎవరినీ ఉపేక్షించబోం. నిబంధనలు పాటించని వాటిని సీజ్ చేయడానికి వెనకాడబోం. అన్ని రకాల అనుమతులు కలిగి ఉండాలి.

– డాక్టర్ లక్ష్మిశిరీష, జిల్లా వైద్యాధికారి

ప్రజలను చైతన్యపరచాలి


మణుగూరురూరల్: కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రేగా కాంతారావు

కరకగూడెం: గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆరోగ్యంపై చైతన్య పరచాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. ఈ మేరకు ఆయన బుధవారం కరకగూడెం మండల కేంద్రంలో జిల్లా డీఎంహెచ్‌ఓ శిరీషతో కలిసి పర్యటించారు. గ్రామంలో జ్వరాల కేసులు నమోదవుతున్న తరుణంలో నిరంతరం వైద్య సిబ్బంది వైద్య శిబిరాలను నిర్వహించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రభుత్వ విప్ రేగా డీఎంహెచ్‌ఓ శిరీషను కోరారు. అనంతరం గ్రామంలోని సైడ్ డ్రెయినేజీలను పరిశీలించి మురుగు పారేలా సంబంధిత శాఖ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు పర్షియా నాయక్, కారం మధు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జీలుగు విత్తనాలు పంపిణీ

మణుగూరురూరల్: మణుగూరు మండలంలోని రైతులకు ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘం ఆధ్వర్యంలో బుధవారం ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు రాయితీపై అందించే జీలుగు విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జీలుగు విత్తనాలు, పచ్చిరొట్ట ఎరువుల వల్ల భూసారం పెరిగి దిగుబడి కూడా ఎక్కువగా వస్తుందన్నారు. మణుగూరు జెడ్పీటీసీ పోశం నరసింహారావు, ఏడీఏ తాతారావు, ఏఈఓ వీరేంద్రనాయుడు, సొసైటీ ఉపాధ్యక్షుడు దొండేటి రామ్మోహన్, సొసైటీ డైరెక్టర్లు మామిడిపల్లి సీతారాములు, పిన్నమనేని మాధవి, గుమ్మాల రాంబాబు, తడికమల్ల జానకమ్మ, పప్పుల ప్రసాద్, శంకర్, అబ్బాస్ అలీ, మానిటరింగ్ అధికారి రమేష్, సంఘ సీఈఓ జ్ఞానదాస్, సిబ్బంది తాజుద్దీన్, రాఘవులు, సతీష్, రైతులు పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరణ

ఇంటర్ ఫలితాల్లో ప్రతిభను కనబర్చి ఉత్తీర్ణత సాధించిన మణుగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల వివరాలతో కూడిన కరపత్రాలను పినపాక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ కళాశాల విద్యార్థులు ప్రైవేట్ కళాశాలలకు గట్టి పోటీనిస్తూ ఉత్తమ మార్కులు సాధించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మణుగూరు జెడ్పీటీసీ పోశం నరసింహారావు, సమితిసింగారం సర్పంచ్ బచ్చల భారతి, కళాశాల ప్రిన్సిపల్ యూసఫ్, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ జన్మదిన వేడుకలు

భద్రాచలం: ఎమ్మెల్సీ తాతా మధు జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అరికెల తిరుపతిరావు, యువజన నాయకుడు నక్కా ప్రసాద్‌ల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరిపారు. తొలుత శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానంలో ఆయన పేరిట ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం కూనవరం రోడ్డులో ఉన్న సరోజమ్మ వృద్ధాశ్రమంలో మల్లెల రవి చంద్ర, నక్కా ప్రసాద్, ఆశ్రమ నిర్వహకురాలు సరోజమ్మలు కేక్‌ను కట్ చేశారు. వృద్ధులకు అన్నదానం జరిపారు. కార్యక్రమంలో లోకేష్, సతీష్, జింధా, దిలీప్, రేపాక రాంబాబు, జీవీ రాంబాబు, నాగేశ్వరరావు, దిలీప్, నవీన్, శామ్యూల్, రమేష్, బోళ్ల కష్ణ, అజయ్, అంబు తదితరులు పాల్గొన్నారు.


వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, సరోజమ్మ

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠ


అన్నపురెడ్డిపల్లి: స్వామి వారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు

అన్నపురెడ్డిపల్లి: మండల పరిధిలోని తాటి బుచ్చన్న గూడెం గ్రామంలో బుధవారం సీతారామ చంద్ర స్వామి, జీవ ధ్వజస్తంభ, ముత్యాలమ్మ తల్లి, నాభిశిల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలను వైభవంగా జరిపించారు. ఉదయం నుంచి ఆలయంలో చేపట్టిన పలు పూజా కార్యక్రమాల్లో స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, ములకలపల్లి జెడ్పీటీసీ సభ్యురాలు సున్నం నాగమణి, జారే ఆదినారాయణ పాల్గొని, తీర్థప్రసాదాలను స్వీకరించారు. విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొనే భక్తులకు ఇబ్బందులు కలగకుండ ఆలయ కమిటీ వారు అన్ని ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు బోయినపల్లి సుధాకర్, వీరబోయిన వెంకటేశ్వర్లు, కొత్తూరి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు ఐనపనూరి రాంబాబు, దోసపాటి రాంబాబు, అన్నపురెడ్డిపల్లి ఉప సర్పంచ్ పర్సా వెంకటేశ్వర్లు, వీరబోయిన నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

అశ్వాపురం: మండల పరిధిలోని సండ్రలబొడు గ్రామంలోని బండ్లసిరిగుట్టపై శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠ బుధవారం వైభవంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. వేలాది మంది భక్తుల సమక్షంలో కన్నుల పండుగగా కార్యక్రమం చేపట్టారు. భక్తులకు స్వామి వార్ల దర్శనం అనంతరం తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డూ ప్రసాదం అందజేశారు. అనంతరం భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు దాహం తీర్చేందుకు మానవసేవే మాధవసేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో మజ్జిగ, అన్నదానంలో పెరుగును అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ బాధ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ధ్వజస్తంభ ప్రతిష్ఠ

దమ్మపేట: సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠ కార్యక్రమాన్ని వేద పండితుల సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. బుధవారం మండల కేంద్రంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠ కార్యక్రమాన్ని పురస్కరించుకుని వేద పండితులు విజయమారుతీ శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు వేర్వేరుగా హాజరయ్యారు. ఎమ్మెల్యే, తుమ్మలకు ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికి, శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, దారా యుగంధర్, యార్లగడ్డ బాబు, చిన్నశెట్టి సత్యనారాయణ, పానుగంటి చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ తహసీల్దార్ బదిలీ

అశ్వాపురం: అశ్వాపురం డిప్యూటీ తహసీల్దార్ మణిధర్‌ను దుమ్ముగూడెం తహసీల్దార్‌గా బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ అనుదీప్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. దుమ్ముగూడెం డిప్యూటీ తహసీల్దార్ ప్రతాప్‌ను అశ్వాపురం డిప్యూటీ తహసీల్దార్‌గా బదిలీ చేశారు. ఇద్దరు గురువారం బాధ్యతలు చేపట్టనున్నారు.

కంటి వెలుగు శిబిరం

చండ్రుగొండ: మండలంలోని మద్దుకూరు గ్రామంలో ఉచిత కంటివెలుగు శిబిరాన్ని సర్పంచ్ పద్దం వినోద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 18 ఏళ్ల వయస్సు నిండిన ప్రతిఒక్కరూ ఉచిత కంటి శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సొసైటీ వైస్‌చైర్మెన్ నల్లమోతు వెంకటనారాయణ, వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పొగాకుతోనే ప్రాణాంతక వ్యాధులు

చర్ల: పొగాకును పీల్చడం మూలంగానే కేన్సర్ వంటి వ్యాధులు సంభవిస్తున్నాయని, సిగరెట్లు, బీడీలు, చుట్టలు వంటివి తాగడాన్ని మానేయాలని కొయ్యూరు ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ శ్రీధర్ అన్నారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించురకుని బుధవారం కొయ్యూరులో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డీపీఎంఓ ముత్యాల రావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కేన్సర్ బాధితుడికి ఆర్థిక సాయం

బూర్గంపాడు: ఐటీసీ అనుబంధ సంస్థ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సారపాక గ్రామానికి చెందిన ఎం.విశ్వేశ్వరావు అనే కేన్సర్ బాధితుడికి బుధవారం రూ.20వేలు ఆర్థిక సాయం చేశారు. బాధితుడు ఐటీసీ కర్మాగారంలో సెక్యూరిటీ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్నారని అధ్యక్షుడు సూర్యభాస్కరావు, కార్యదర్శి విజయ్‌లు తెలిపారు. కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి ఎం.సత్యనారాయణ, మరదన శ్రీనివాస్, చాంద్ బాషా, మనీష్ శర్మ, ఖాదర్‌వలీ, సెక్యూర్టీ సిబ్బంది రాఘవేంద్ర, రెనాల్ట్ తదితరులు పాల్గొన్నారు.

సమ్మెకు మద్దతు

మణుగూరురూరల్: తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీటీపీఎస్ కాంట్రాక్ట్ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం మూడో రోజుకు చేరింది. సమ్మె శిబిరాన్ని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బి.అయోధ్య సందర్శించి పార్టీ తరపున సంపూర్ణ మద్దతును తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీటీపీఎస్ నిర్మాణ ప్రారంభం నుంచి కాంట్రాక్ట్ కార్మికులుగా పని చేస్తూ.. ప్లాంట్‌లో ఉత్పత్తి అయ్యేంత వరకు కష్టించి పని చేసినప్పటికీ వారి పట్ల జెన్‌కో యాజమాన్యం, ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం దారుణమన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు లేబర్ యాక్ట్ ప్రకారం జీతాలు చెల్లించాలని, ఎనిమిది గంటల పని విధానం అమలుచేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కార్మికులందరిని జెన్‌కో కాంట్రాక్ట్ కార్మికులుగా గుర్తించాలని, ఈఎస్ఐ, ఈపీఎఫ్ సౌకర్యాలను కల్పించి అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి అక్కి నరసింహారావు, సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఎస్‌కె.సర్వర్, ఎంపీటీసీ కామిశెట్టి రామారావు పాల్గొన్నారు.

ఓటర్ జాబితా సవరణలపై సమావేశం

భద్రాచలంఅర్బన్: భద్రాచలం నియోజకవర్గస్థాయిలో ఒకే కుటుంబంలో ఆరు ఓటర్ల కన్నా ఎక్కువ ఉంటే ఫారం 8 ఏ ద్వారా పొందుపరిచి మార్పు చేసుకోవచ్చని భద్రాచలం రెవెన్యూ డివిజనల్ అధికారి, ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి రత్న కల్యాణి అన్నారు. బుధవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులతో ఓటర్ల జాబితాలోని వివిధ అంశాలపై ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని పాత పోలింగ్ బూతుల స్థానంలో కొత్త వాటి కోసం సంబంధిత రాజకీయ నాయకులు సలహాలు సూచనలు ఇవ్వాలని కోరారు. నియోజకవర్గస్థాయిలో బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకం చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఏఓ రామకృష్ణ, సీనియర్ అసిస్టెంట్ రమేష్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో సూచనలు చేస్తున్న ఆర్డీఓ రత్నకల్యాణి

2 నుంచి సెంట్రల్ లైటింగ్ పనులు

అశ్వారావుపేటరూరల్: దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న సెంట్రల్ లైటింగ్ పనులు ఎట్టకేలకు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు జూన్ 2వ తేదీన స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు సెంట్రల్ లైటింగ్, నాలుగు లైన్ల రోడ్డు విస్తరణ పనులను ప్రారంభించనున్నారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లను స్థానిక రోడ్లు భవనాల శాఖ ఏఈ రామిశెట్టి శ్రీనివాస్, జేటీఓ శెట్టిపల్లి కృష్ణార్జున్‌రావు ఆధ్వర్యంలో చేస్తున్నారు. కాగా, నియోజకవర్గ కేంద్రమైన అశ్వారావుపేటలో సెంట్రల్ లైటింగ్, భద్రాచలం మార్గంలో నాలుగు లైన్ల రోడ్డు విస్తరణ పనులకు గడిచిన మే నెలలో టెండర్ల ప్రక్రియ పూర్తి అయింది. దాంతో గడిచిన మూడు రోజులుగా స్థానిక ఆర్అండ్‌బీ శాఖ అధికారులు భద్రాచలం మార్గంలో ముందుగా నాలుగు లైన్ల రోడ్డు విస్తరణకు మార్కింగ్‌లు చేసే పనులు చేస్తున్నారు. దశాబ్దాల కల నేరవేరబోతున్న నేపథ్యంలో అది కూడా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజున పనుల ప్రారంభం కానున్న సందర్భంగా స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఆరోగ్య శిబిరం విజయవంతం


కొత్త కావడిగుండ్లలో వైద్య శిబిరం నిర్వహిస్తున్న సిబ్బంది

అశ్వారావుపేటరూరల్: మండలంలోని మారుమూల అటవీ ప్రాంతంలోని కొత్త కావడిగుండ్ల గ్రామంలో బుధవారం ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. గుమ్మడవల్లి పీహెచ్‌సీ వైద్యాధికారిణి మధులిక ఆదేశాల మేరకు సీజనల్ వ్యాధులు, జ్వరాలు వ్యాప్తి కాకుండా ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో మొత్తం 36 మందికి ఆరోగ్య పరీక్షలు చేసి, ఆరుగురు జ్వర పీడితులను గుర్తించి వైద్య చికిత్స చేశారు. అనంతరం సీజనల్ వ్యాధులు, పరిసరాల పరిశుభ్రత గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి అజ్మీర వెంకటేశ్వరరావు, పర్యవేక్షులు పి.కృష్ణయ్య, ఏఎన్ఎంలు రాధాబాయి, స్వరూప, ఆశ కార్యకర్తలు సమత, మంగ పాల్గొన్నారు.


భద్రాచలంఅర్బన్: భద్రాచలంలోని జీయర్ మఠంలో బుధవారం హోమియో వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరంలో ప్రభుత్వ హోమియో వైద్యుడు బి.వెంకటేశ్వరరావు పరీక్షించి ఉచితంగా హోమియో మందులు అందజేశారు. వివిధ దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారిని పరీక్షించిన మందులను అందజేశారు. పలు సూచనలు, సలహాలు అందించారు. సిబ్బంది రత్నావళి, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

బూర్గంపాడు: తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని తహసీల్దార్ భగవాన్‌రెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఉత్సవాలపై బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ దశాబ్ది ఉత్సవాల్లో అధికారులు, ప్రజలను భాగస్వాములను చేస్తూ జూన్ 2వ తేదీ నుంచి 22 వరకు 21 రోజుల పాటు నిర్వహించాలని సూచించారు. ఈ ఉత్సవాలలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని తెలిపారు. సమిష్టిగా కృషి చేసి ఉత్సవాలను విజయవంతం చేయాలని సూచించారు. సమావేశంలో జెడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత, పీఏసీఎస్ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, ఎంపీడీఓ వివేక్‌రామ్, ప్రత్యేక అధికారి తిరుమలేష్, మండల అధ్యక్షుడు గోపి రెడ్డి రమణారెడ్డి, వివిధ శాఖల అధికారులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

మండలంలో 'దశాబ్ది' వెలుగులు..


ట్రాన్స్‌కో ఏడీఈ కార్యాలయం వద్ద..


గంగారం విద్యుత్ సబ్ స్టేషన్..

అశ్వారావుపేటరూరల్: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల నేపథ్యంలో బుధవారం పలు ప్రభుత్వ కార్యాలయాలకు విద్యుత్ దీపాలంకరణ ఏర్పాటు చేశారు. రేపటి(శుక్రవారం) నుంచి ఈ నెల 22వ తేదీ వరకు దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో మండలంలోని గంగారం సబ్ స్టేషన్, అశ్వారావుపేటలోని ట్రాన్స్‌కో ఏడీఈ కార్యాలయానికి రంగు రంగుల విద్యుత్ లైట్లతో ముస్తాబు చేశారు. అదే విధంగా మిగిలిన ప్రధాన ప్రభుత్వ కార్యాలయాలకు కుడా విద్యుత్ దీపాలంకరణలు ఏర్పాటు చేసే పనుల్లో అధికారుల, సిబ్బంది నిమగ్నం అయ్యారు.

సమ్మె విరమించిన వీఓఏలు

అన్నపురెడ్డిపల్లి: మండలంలో వీఓఏలు చేపట్టిన నిరవధిక సమ్మెను బుధవారం విరమించారు. సమ్మె చేస్తున్న వీఓఏలకు మండల సీపీఎం కార్యదర్శి జంగిలి వెంకటరత్నం నిమ్మరసం ఇచ్చి విరమింపచేశారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ వీఓఏల డిమాండ్ల పట్ల సానుకూలంగా స్పందించడంతో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సమ్మెను విరమిస్తున్నట్లు వీఓఏలు తెలిపారు. కార్యక్రమంలో వీఓఏలు కమల కుమారి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

భద్రాచలంఅర్బన్: ఐకేపీ వీఓఏల సమ్మె డిమాండ్లపై సానుకూలంగా స్పందించిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హామీతో సమ్మెను తాత్కాలికంగా విరమిస్తున్నట్లు సీఐటీయూ మండల కో–కన్వీనర్ మర్లపాటి రేణుక తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకులు ఎస్.నాగరాజు. జి.లక్ష్మణ్, పి.సంతోష్, అజయ్ కుమార్, భద్రాద్రి కార్ స్టాండ్ యూనియన్ అధ్యక్షుడు రమణ, గౌరవ అధ్యక్షుడు రామిరెడ్డి, ఫ్రూట్స్ యూనియన్ నాయకులు రాము, కేవీపీఎస్ నాయకులు కోరాడ శ్రీనివాస్, కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ నాయకులు రాము, ఎస్‌డబ్ల్యూఎఫ్ నాయకులు దుర్గా చారి, ఐకేపీ వీఓఏ పట్టణ కోశాధికారి సీతారత్నం, రోజా కుమారి, సల్మా, యశోద, శ్యామల, అనురాధ, అరుణ, కృష్ణవేణి, విద్యా కుమారి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

అశ్వాపురం: మండల కేంద్రంలో 44 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న వీఓఏలు మంత్రి హామీతో సమ్మె విరమించారు. ఈ సందర్భంగా బుధవారం మండల కేంద్రంలో సీఐటీయూ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వీఓఏల సంఘం జిల్లా కార్యదర్శి సురకంటి అరుణ ఆధ్వర్యంలో మాట్లాడారు. సంఘం అధ్యక్షురాలు శ్రీలత, రమాదేవి, సత్యవాణి, నాగరాజకుమారి, సుజాత, గోవిందమ్మ, ముత్తయ్య, శ్రీను, లత, స్వరూప, హైమ తదితరులు పాల్గొన్నారు.


భద్రాచలంఅర్బన్: సమ్మెను విరమిస్తున్నట్లు ప్రకటిస్తున్న సీఐటీయూ నాయకులు

అశ్వారావుపేటరూరల్: స్థానిక పాత ఎంపీడీఓ కార్యాలయం వద్ద జరిగిన వీఓఏల సమ్మె శిబిరంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ మాట్లాడుతూ.. వేతనాలు పెంచేందుకు ప్రభుత్వం హామీ ఇవ్వడంతో సమ్మెను విరమిస్తున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో వీఓఏలు రేవతి, జయలక్ష్మి, శివ కుమారి, కృష్ణకుమారి, బుజ్జి, లలిత, రజియా, అనూష, సుజాత, జ్యోతి ఉన్నారు.